# BSNL Employees Union

## చారిత్రాత్మక విజయం- కుదిరిన వేతన సవరణ ఒప్పందం

**ముఖ్యాంశాలు**

1. 1-1-2007 నాటికి BSNL ఉద్యోగులుగా ఉన్న వారికి, 1-1-2007 నాటి బేసిక్ పే + 68.8% డి ఎ పై 30% ఫిట్మెంట్ బెనిఫిట్ తో కొత్త వేతనం నిర్ణయిస్తారు.
2. వేతన స్కేల్లు 21/22 సంవత్సరాల స్పాన్ తో వుంటాయి.
3. 9200-13200 మరియు 9850-14600 స్కేల్లు DOT ఆమోదం వచ్చిన తర్వాత ఇస్తారు.
4. సాంవత్సరిక ఇంక్రిమెంటు 3% గా ఉంటుంది.
5. ప్రమోషన్ సమయం లో కూడా 3% ఇంక్రిమెంటు ఇస్తారు.
6. BCR-10% Grade IV ప్రమోషన్ రానివారికి ఇచ్చే ఇంక్రిమెంటు ను 1-1-2007 ముందు పొందిన ఉద్యోగులకు, ఆ ఇంక్రిమెంటును బేసిక్ లో కలిపి పే ఫిక్సేషన్ చేస్తారు. గ్రేడ్ IV ఇంక్రిమెంటు 1-1-2007 తర్వాత వచ్చిన వారికి 3% ఇంక్రిమెంటుగా ఇస్తారు.
7. వేతన సవరణ 1-1-2007 నుండి అమలులోకి వస్తుంది. ప్రమోషన్ తేది నుండి లేదా ఇంక్రిమెంటు తేది నుండి ఆప్షన్ ఇచ్చే సౌకర్యం ఉంటుంది.
8. రెండు లేదా అంతకు మించిన స్టేజి లలో బంచింగ్ ఏర్పడిన పక్షంలో, బంచింగ్ ఏర్పడిన రెండు స్టేజిల తర్వాత ఒక ఇంక్రిమెంటు ఇస్తారు.
9. HRA 10%, 20%, 30% లాగ 27-2-2009 నుండి అమలయ్యేలా వివిధ పట్టణాల జనాభాను బట్టి ఇస్తారు.
10. CCA 27-02-2009 నుండి రద్దవుతుంది.
11. ట్రాన్స్ పోర్టు అలవెన్సు యథాతథంగా కొనసాగుతుంది. దీనిని 1-1-2012 లో సవరిస్తారు.
12. సైకిల్ మేయిన్టేనేన్స్ ప్రస్తుతం ఉన్న Rs 30/-, Rs 45/- గా నెలకు అవుతుంది.
13. ఫుడ్ అలవెన్సు స్థానంలో స్కిల్ అప్ గ్రేడేషణ్ అలవెన్సు కొత్త బేసిక్ పే పై 2% ఇస్తారు.
14. రూరల్ డ్యూటీ అలవెన్సు యథాతథంగా కొనసాగుతుంది.
15. OTA, TA, DA లాంటివి ఎలాంటి మార్పులు ఉండవు. ఈ అలవెన్సులను 1-1-2012 లో సవరిస్తారు.

16. 40% డిసేబిలిటి ఉన్న మహిళా ఉద్యోగులకు ఇద్దరు పిల్లలకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు నెలకు రూ 1000 చొప్పున చెల్లిస్తారు.

17. EL, CL, HPL, LTC, హాలిడేస్, వర్కింగ్ అవర్సు మొదలయిన వాటిలో ఎలాంటి మార్పు వుండదు.

18. యూనిఫాం కొనసాగుతుంది. యూనియన్ మరియు మేనేజిమెంటు ప్రతినిధుల మధ్య ఈ విషయం లో ఒక అంగీకారం కుదిరేవరకు ఇది కొనసాగుతుంది. చెప్పులు, వాషింగ్ అలవెన్సు, రెయిన్ కోట్లు, కుట్టు కూలి విషయంలో కుడా ఇదే రూలు వర్తిస్తుంది.

19. పాత స్కేలులో, ప్రస్తుతం ఇచ్చే ఫ్యామిలి ప్లానింగ్ మొత్తం మాత్రమే ఇస్తారు. అధికారులకు ఫ్యామిలి ప్లానింగ్ ఇంక్రిమెంటు మార్చేటపుడు మనకు కూడా మారుస్తారు.

20. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే అడ్వాన్సులను పరిశీలించి, ఈ అడ్వాన్సు మొత్తాలను సవరిస్తూ, కొత్త స్కేళ్ళ పై ఉత్తర్వులిస్తారు.

21. బోనస్ విషయంలో, సంస్థ పనితనం ఆధారంగా చేసుకొని యూనియన్ మరియు మేనేజిమెంటు ప్రతినిధులు ఒక కొత్త ఒప్పందం కుదుర్చుకుంటారు.

22. 1-1-2007 ముందు రిటైర్ అయిన ఉద్యోగులకు IDA స్కేళ్ళ పై పెన్షన్ ఇచ్చే అంశం DOT కి రిఫర్ చేయబడినందున, ఈ విషయం DOT నిర్ణయిస్తుంది.

23. వేతనసవరణ వల్ల వచ్చే అనామలీలను ప్రత్యేకంగా సవరిస్తారు.

24. అధికారులకు 78.2% DA మెర్జర్ అంశం అంగీకరిస్తే, నాన్ ఎగ్జిక్యుటివ్ ల కు కూడా అంగీకరిస్తారు.

25. కొన్ని క్యాడర్ల స్కేళ్ళ అప్ గ్రేడేషన్ వేతన సవరణ కమిటి పరిధిలోకి రాదు. కనుక, ఈ విషయాన్ని మేనేజిమెంటు నిర్ణయించవలసి ఉంటుంది.

26. వేతనసవరణ కాల పరిమితి, అధికారులకు ఎప్పుడు జరిగితే అప్పుడు వుంటుంది.

**వేతన సవరణ చర్చలు ఫలవంతం కావడానికి సహకరించిన వారికి**

**…… అందరికి అభినందనలతో**

***జె. సంపత్ రావు***

**సర్కిల్ కార్యదర్శి**